**రుద్రఎం-2**

గగనతలం నుంచి భూతలంపై లక్ష్యాల్ని ఛేదించగల రుద్ర ఎం-2 క్షిపణి ప్రయోగాన్ని మే 29న విజయవంతంగా నిర్వహించారు. ఒడిశా తీరంలో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30 ఫైటర్ జెట్ నుంచి ఈ ప్రయోగం చేపట్టారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో డీఆర్‌డీవో సైంటిస్టులు ఈ క్షిపణిని రూపొందించారు.

# ‘భూ సేకరణ చట్టం-1894’ వర్తించని రాష్ట్రాలు ఏవి?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకానమీ**

**1. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది వాటిలో సరైనది?**
ఎ. బీహార్ అత్యధిక జనసాంద్రతను, అత్యల్ప మానవాభివృద్ధి సూచికను కలిగి ఉంటుంది
బి. కేరళ అత్యధిక అక్షరాస్యత రేటును, అత్యధిక లింగ నిష్పత్తి కలిగి ఉంది
సి. గోవా అత్యధిక పట్టణీకరణ శాతం గల రాష్ట్రం, అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రం
డి. ఉత్తరప్రదేశ్ అత్యధిక జనాభా గల రాష్ట్రం, అత్యల్ప అక్షరాస్యతగల రాష్ట్రం
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) అన్నీ సరైనవే

**2. తెలంగాణ రాష్ట్రంలో కింది జిల్లాలోని లింగ నిష్పత్తి ప్రకారం ఆరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. హైదరాబాద్ బి. వనపర్తి
సి. జోగులాంబ గద్వాల డి. రంగారెడ్డి
ఇ. మేడ్చల్ ఎఫ్ సంగారెడ్డి
1) ఎ, ఇ, డి, బి, సి, ఎఫ్
2) ఇ, ఎ, డి, ఎఫ్, బి, సి
3) డి, ఎ, ఇ, బి, ఎఫ్, సి
4) సి, ఎఫ్, బి, ఇ, ఎ, డి

**3. కింది వాటిని జతపర్చండి.**

| కమిటీ | మిగులు నిధులు |
|---|---|
| ఎ. లలిత్ కుమార్ కమిటీ | 1. రూ.34.09 కోట్లు |
| బి. వశిష్ట భార్గవ కమిటీ | 2. రూ.117.45 కోట్లు |
| సి. తెలంగాణ ప్రాంతీయ కమిటీ | 3. రూ.28.34 కోట్లు |
| | 4. రూ.107.13 కోట్లు |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-4
3) ఎ-1, బి-4, సి-3
4) ఎ-2, బి-1, సి-3

**4. కింది వాటిని జతపర్చండి.**
ఎ. అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధ చట్టం ఎ. 1977
బి. పట్టాదార్ పాస్‌బుక్ చట్టం బి. 1971
సి. పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టం సి. 1976
డి. లైసెన్స్ గల సాగుదార్ల చట్టం- డి. 2011
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-1, బి-3, సి-4, డి-2

**5. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్రంలో ఉపాంత శ్రామికుల సంఖ్య, ప్రధాన శ్రామికుల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా- హైదరాబాద్
బి. తెలంగాణ రాష్ట్రంలో ఉపాంత శ్రామికుల సంఖ్య తక్కువగా ఉన్న జిల్లా- ములుగు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**6. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా భూ కమతాల శాతాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. షెడ్యూల్డ్ కులాలు బి. షెడ్యూల్డ్ తెగలు
సి. వ్యవస్థాగతం డి. ఇతరులు
1) డి, సి, ఎ, బి 2) డి, బి, సి, ఎ
3) ఎ, బి, సి, డి 4) డి, బి, ఎ, సి

**7. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని గోదావరి నదికి సంబంధించిన ప్రాజెక్ట్. ఇది భద్రాద్రి జిల్లాలో ఉంది
బి. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం కృష్ణా నదికి సంబంధించిన ప్రాజెక్టు. ఇది ఖమ్మం జిల్లాలో ఉంది
సి. మహాత్మాగాంధీ ఎత్తిపోతల ప్రాజెక్టు కృష్ణానదికి సంబంధించింది.
ఇది నాగర్‌కర్నూలు జిల్లాలో ఉంది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**8. తెలంగాణ రాష్ట్రంలో 2019-20, 2020-21 సంవత్సరాల్లో ఎరువుల వినియోగం పెరుగుదల శాతం ఉన్న మొదటి మూడు జిల్లాలు ఏవి?**
1) మహబూబాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి
2) సిద్దిపేట, మహబూబాబాద్, సంగారెడ్డి
3) సంగారెడ్డి, మహబూబాబాద్, సిద్దిపేట
4) మహబూబాబాద్, సిద్దిపేట, నిర్మల్

**9. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. మొదటి ప్రణాళిక ప్రారంభం నాటికి దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య 5
బి. ప్రస్తుతం ప్రభుత్వ రంగానికి రిజర్వ్ చేసిన పరిశ్రమల సంఖ్య 2
సి. జూదం, బెట్టింగుల్లో దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిషేధించారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) అన్నీ

**10. పురాతన శాసనాలను డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు 2023-24 సంవత్సరంలో ఏ వ్యవస్థను ప్రవేశ పెట్టారు?**
1) డిజిటల్ సేవ 2) డిజిటల్ శ్రీ
3) భారత్ శ్రీ 4) భారత్ సేవ

**11. లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఖగోళ జీవకోటి సూచిక) ప్రకారం 2010లో బయలాజికల్ డైవర్సిటీ కన్వెన్షన్ క్రమక్షయాన్ని అరికట్టి ఏ సంవత్సరం నాటికి పూర్తిస్థాయికి తేవాలని తీర్మానించింది?**
1) 2022 2) 2020
3) 2025 4) 2030

**12. హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్‌లో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ సూచికను న్యూ ఎకనామిక్ ఫౌండేషన్ వారు రూపొందించారు
బి. జీడీపీ నుంచి సామాజిక, పర్యావరణ వ్యయాలను తీసివేస్తే వచ్చేదే హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్
సి. ఇటీవల విడుదల చేసిన ఈ ఇండెక్స్‌లో దేశం 126వ స్థానంలో ఉంది
1) ఎ, సి 2) అన్నీ
3) ఎ, బి 4) బి, సి

**13. కింది లావాదేవీలో దీర్ఘకాలిక మూలధన ఖాతాలో భాగం ఏది?**
1) దేశం ద్వారా రత్నాలు, ఆభరణాలు ఎగుమతి
2) విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల వ్యయాలు
3) యూఎస్‌లో స్థిరపడిన భారతీయ పెన్షనర్లకు చెల్లింపు
4) విదేశాల్లో స్వదేశీ సంస్థల పెట్టుబడుల

**14. ఎగ్జిమ్ బ్యాంక్ ద్వారా విస్తరించిన క్రెడిట్ అనేది ఒక ఫండ్ వనరు. స్వదేశీ వ్యాపారానికి ఈ-సాయం అందించడం కోసం ప్రభుత్వం లాంటి ఒక సంస్థ దేన్ని సాధ్యం చేస్తుంది?**
1) భారత సంస్థల నుంచి మాత్రమే వస్తువుల దిగుమతిని
2) భారత సంస్థలకు మాత్రమే వస్తువుల ఎగుమతిని
3) భారత ప్రభుత్వానికి మాత్రమే కన్సల్టెన్సీ విస్తరణను
4) ఎక్కడి నుంచైనా వస్తువులు, పరికరాల సేకరణను



**15. ‘పర్మిట్ – కోటా – లైసెన్స్ రాజ్’ దేన్ని సూచిస్తుంది?**
1) లైసెన్సింగ్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పరిశ్రమలను నియంత్రణ చేస్తుంది
2) వ్యాపార వాణిజ్యంపై ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ
3) విదేశీ పెట్టుబడిని సమీకరించడం
4) అడ్డంకులు లేకుండా స్వేచ్ఛాయుత వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక రంగాలు

**16. మౌలిక సదుపాయాల వర్గాలకు సంబంధించి కింది ప్రకటనల్లో ఏది సత్యం?**
1) మౌలిక సదుపాయాలు రెండు వర్గాలుగా విభజించారు- రాజకీయ, సామాజిక
2) మౌలిక సదుపాయాలు రెండు వర్గాలుగా విభజించారు- ఆర్థిక, సామాజిక
3) మౌలిక సదుపాయాలు రెండు వర్గాలుగా విభజించారు- రాజకీయ, ఆర్థిక
4) మౌలిక సదుపాయాలు రెండు వర్గాలుగా విభజించారు- సాంకేతిక, సామాజిక

**17. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ. మిషన్ ఇంద్రధనస్సు | 1. 2020 |
| బి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఆరోగ్య మిషన్ | 2. 2018 |
| సి. ఆయుష్మాన్ భారత్ | 3. 2014 |
| డి. జననీ శిశు సురక్ష కార్యక్రమం | 4. 2021 |
| ఇ. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ | 5. 2011 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5 2) ఎ-3, బి-4, సి-2, డి-1, ఇ-5
3) ఎ-3, బి-4, సి-2, డి-5, ఇ-4 4) ఎ-3, బి-2, సి-1, డి-5, ఇ-4

**18. ‘భూ సేకరణ చట్టం- 1894’ వచ్చినప్పుడు వర్తించని రాష్ట్రాలను గుర్తించండి?**
ఎ. హైదరాబాద్ బి. మైసూర్
సి. ట్రావెన్‌కోర్ డి. జునాగఢ్
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, సి

**19. సరైన ప్రకటనలను గుర్తించండి?**
ఎ. బూమ్ (వ్యాపార విజృంభణ)లో నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది
బి. బూమ్‌లో డిమాండ్ పెరుగుతుంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**20. కింది వాటిలో సరి కానిది ఏది?**
ఎ. Cannon of Equality (సమానతా నియమం)ని ఆడం స్మిత్ అందించాడు
బి. ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (FRBM) చట్టం 2003లో ఆమోదం పొందింది
సి. దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుంది
డి. దేశంలో కనీస ప్రత్యామ్నాయ పన్నును 1992లో ప్రవేశ పెట్టారు
1) అన్నీ సరైనవి 2) బి
3) డి 4) బి, డి

**21. 2021-22లో వరి ఉత్పత్తికి సంబంధించి కింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. పశ్చిమ బెంగాల్ బి. ఉత్తరప్రదేశ్
సి. పంజాబ్
1) ఎ > బి > సి 2) బి > ఎ > సి
3) బి > సి > ఎ 4) సి > ఎ > బి

**22. ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకులు దేనిలో భాగంగా రూపొందాయి?**
1) వాణిజ్య బ్యాంకులు
2) భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకులు
3) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
4) సహకార పరపతి నిర్మాణం కో ఆపరేటివ్ క్రెడిట్ స్ట్రక్చర్

**23. కింది వాటిలో దేన్ని దేశ జాతీయ ఆదాయంలో చేర్చారు?**
1) అద్దె, బదిలీ చెల్లింపులు
2) వడ్డీ, బదిలీ చెల్లింపులు
3) వేతనాలు, బదిలీ చెల్లింపులు
4) అద్దె, వడ్డీ, వేతనాలు, జీతం, లాభాలు

**24. కింది ప్రకటనల్లో సరి కానిది ఏది?**
ఎ. 2023 డేటా ప్రకారం అంతర్జాతీయ ద్రవ్యనిధిలో దేశం ఓటు వాటా 10 శాతం
బి. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ రెండింటిని బ్రెట్టన్ ఉడ్స్ కవలలుగా పిలుస్తారు
సి. డబ్ల్యూటీవో ప్రధాన కార్యాలయం- జెనీవా
1) బి, సి 2) ఎ
3) ఎ, సి 4) ఎ, బి, సి

**25. కింది వాటిని జతపర్చండి?**
ఎ. బహుకోణ పేదరిక సూచిక 1. 2010
బి. మానవాభివృద్ధి సూచిక 2. 1990
సి. భౌతిక జీవన ప్రమాణ సూచిక 3. 1979
4. 1982
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-2, సి-4
3) ఎ-3, బి-2, సి-1
4) ఎ-1, బి-3, సి-4

**26. కింది వాటిని జతపర్చండి?**
ఎ. WTO 1. 2017
బి. IBRD 2. 2016
సి. వస్తుసేవల పన్ను 3. 1945
డి. దేశంలో డీమానిటైజేషన్ 4. 1995
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**27. తెలంగాణలో అత్యల్ప జన సాంద్రత గల జిల్లాలు ఏవి?**
1) ములుగు, కుమ్రం భీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్
2) ములుగు, నాగర్‌కర్నూల్, కుమ్రం భీం ఆసిఫాబాద్
3) ములుగు, కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి
4) ములుగు, నాగర్‌కర్నూల్, జయశంకర్ భూపాలపల్లి

**28. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయ రాబడి అంశం ఆధారంగా చేసుకొని పన్నుల రాబడిని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. రాష్ట్ర సొంత పన్నుల రాబడి
బి. రాష్ట్ర సొంత పన్నేతర రాబడి
సి. కేంద్ర ప్రభుత్వ వాటా
డి. కేంద్ర ప్రభుత్వం విరాళాలు (Grants)
1) బి, డి, సి, ఎ
2) డి, బి, సి, ఎ
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి, సి

**29. తెలంగాణ రాష్ట్రానికి ఏ పన్నుల ద్వారా ఎక్కువ రాబడి లభిస్తుంది?**
1) రాష్ట్ర వస్తు-సేవ పన్ను
2) స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్
3) ఎక్సైజ్
4) సేల్స్ ట్యాక్స్

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-2, | 4-1, |
| 5-1, | 6-4, | 7-3, | 8-1, |
| 9-4, | 10-3, | 11-2, | 12-2, |
| 13-4, | 14-4, | 15-1, | 16-4, |
| 17-3, | 18-1, | 19-2, | 20-3, |
| 21-1, | 22-4, | 23-4, | 24-1, |
| 25-1, | 26-3, | 27-3, | 28-3, |
| 29-1. | | | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

